నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం ఫిబ్రవరి 15, 2024 www.navatelangana.com

తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆర్డీవో

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బాన్సువాడ రెవిన్యూ డివిజనల్ అధికారి భుజంగరావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులు, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. తప్పనిసరిగా సమయపాలన పాటించి, బాధ్యతగా ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు చేపట్టాలని ఎమ్మార్వో దశరథ్‌కు సూచించారు. ఆయన వెంట రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.


రికార్డులు తనిఖీ చేస్తున్న ఆర్డీవో

స్కూళ్లల్లో వసంతి పంచమి వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్/నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఆర్మూర్ పట్టణంలోని పలు స్కూళ్లల్లో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ లోని హోవర్డ్‌హైస్కూల్‌తో పాటు ఆర్మూర్ పట్టణంలోని నలంద, జెంటిల్ కిడ్స్, పెర్కిట్ కాంతి హై స్కూల్, చేపూర్ శివారు క్షత్రియ పాఠశాల తదితర స్కూళ్లల్లో అడ్మిషన్ చేసుకోబోయే పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


ఆర్మూర్‌లోని నలంద స్కూల్‌లో..

పార్టీ మారితే.. అక్రమాలన్నీ సక్రమాలా.?

- 4 కోట్ల విలువైన స్కూల్ భూమి అక్రమంగా కబ్జా
- కోర్టు ఆదేశాలు ధిక్కరిస్తూ యథేచ్ఛగా నిర్మాణాలు
- రాజకీయ అండ ఉండటంతో చర్యలకు అధికారుల వెనకడుగు
- అక్రమాలను కప్పి పుచ్చుకునేందుకు బీఆర్ఎస్ నుంచి అధికారపార్టీకి జంప్
- కామారెడ్డి ఎమ్మెల్యే స్పందించి భూములు ప్రభుత్వ పరం చేసేనా..?

నవతెలంగాణ-కామారెడ్డి

వారు ఓ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ దంపతులు.. ప్రభుత్వ స్కూల్‌కు చెందిన సుమారు 4 కోట్ల విలువైన 30 గుంటల భూమిని అక్రమంగా కబ్జాకు పాల్పడ్డారు. స్థానికులు స్పందించి అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం. గత ప్రభుత్వం, గత ఎమ్మెల్యే అండగా ఉండటంతో చర్యలు తీసుకునేందుకు అధికారులు సైతం వెనకడుగువేశారు. కబ్జా స్థలంలో నిర్మాణాలు చేపట్టగా.. దీంతో గ్రామస్తులు కోర్టులో ఫిర్యాదు చేయగా.. ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దంటూ కోర్టు సైతం ఆదేశాలు జారీ చేసింది. వాటిని సైతం లెక్కచేయకుండా మడిగెల నిర్మాణం పూర్తి చేసి అద్దెకు సైతం ఇవ్వడం గమనార్హం. అయితే ఎన్నికలు పూర్తయి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ అధికారంలోకి రాగా.. సదరు దంపతులు బీఆర్ఎస్ నుంచి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడం గమనార్హం. అక్రమాలు చేసి అధికార పార్టీలోకి మారితే చేసిన అక్రమాలు సక్రమం అవుతాయా..? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట్ గ్రామానికి చెందిన వెంకటరామారెడ్డి తనసొంత భూమి సర్వే నెంబర్ 638లోని రెండు ఎకరాల 11 గుంటల భూమిని ప్రభుత్వ పాఠశాలకు దానంగా ఇచ్చారు. ఆ భూమిపై కన్నేసిన అప్పటి ఉపసర్పంచ్ ముత్తగారి రోజ శిరీష్ గౌడ్ అందులోని 30 గుంటకులకు నకిలీ కాగితాలు సృష్టించి బీఆర్ఎస్ అధికారంలో ఉందనే బలంతో విప్ గంపగోవర్ధన్ తనకు అండతో ఉన్నాడని అక్రమంగా కబ్జాకు పాల్పడినట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో కలెక్టర్ జితేశ్ వి పాటిల్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. గత విప్ గంప గోవర్ధన్ అండతో శిరీష్ గౌడ్ అక్రమంగా పాఠశాల భూమిని కబ్జా చేసి గృహ నిర్మాణానికి అనుమతి తీసుకొని కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారని, దీంతో కోర్టుకు వెళ్తే.. పనులు ఆపాలని ఆదేశాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్మాణం యథేచ్ఛగా చేపట్టి పూర్తి చేసి ప్రస్తుతం అద్దెకు ఇవ్వడం గమనార్హం. అయితే సదరు మాజీ ఉప సర్పంచ్ దంపతులు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడం గమనార్హం.

కబ్జా భూములను ప్రభుత్వ పరం చేస్తామని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చెప్పడంతో ముత్యం పేట్ వాసులు ఎమ్మెల్యేపై కొండంత ఆశతో ఉన్నారు. ఎమ్మెల్యే స్పందించి కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని తిరిగి పాఠశాలకు అప్పగించే ప్రయత్నం చేస్తారా..? లేకుంటే అధికార పార్టీ నాయకులని వదిలేస్తారో అని ముత్యం పేట్ వాసులు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పార్టీ మారితే పట్టించుకోరా..?

గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వారు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలోకి ఈ మధ్యనే చేరారు. అధికారులు ప్రజాప్రతినిధులు అధికార పార్టీలో ఉన్నాడని ఆ పాఠశాల కు చెందిన సుమారు నాలుగు కోట్ల విలువగల భూమిని అతనికి అప్పజెప్తారా.? ప్రభుత్వ పరం చేసుకుంటారా వేచి చూడవలసిందే. ఈ విషయంపై డిపిఒను సంప్రదించేందుకు ప్రయత్నం చేయగా.. అందుబాటులోకి రాలేరు.




స్కూల్ స్థలంలో నిర్మించిన దుకాణ సముదాయాలు

రోజుకో చట్టం.. పూటకో నిబంధన

- కార్పోరేట్ అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీ
- రేపటి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ పిలుపు

నవతెలంగాణ-ఆర్మూర్/మాక్లూర్/కంఠేశ్వర్

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై రేపు దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఆర్మూర్ పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో బుధవారం సమ్మె పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం దేశంలో కార్మికుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. రోజుకో చట్టం, పూటకో నిబంధనలతో శ్రమ దోపిడీ చేస్తుందని మండిపడ్డారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేస్తూ కార్మికుల సంఘటిత శక్తిని విచ్చిన్నం చేస్తూ కార్మిక పోరాటాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. మతం పేరుతో కార్మిక వర్గంలో సైతం విభజన తెస్తూ రాజ్యాంగ విలువల్ని కాలరాస్తుందన్నారు. నూతన మోటార్ వెహికిల్ చట్టం ద్వారా ట్రాన్స్ పోర్ట్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అయోధ్య పేరుతో మత రాజకీయాలు చేస్తూ దేశ ప్రజల దృష్టిని మళ్ళించే కుట్ర చేస్తూందన్నారు. బిజేపి ప్రభుత్వం అవలంబించే అప్రజాస్వామిక కార్మిక, మతోన్మాద నియంతృత్వ విధానాలను నిరసిస్తూ 16న జరిగే నిరసనల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య , మండల నాయకులు సాయిలు, యాదవ రాజు, వి సంతోషి, బాలయ్య ఓ సాయిలు, ఎండీ రఫీక్ ఎమ్‌డి జావిద్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్మూర్‌లో సమ్మె వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

బేవరేజెస్ హమాలీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

బేవరేజెస్ హమాలి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా మాక్లూర్ లోని జిల్లా టిఎస్‌బిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపో హమాలీ కార్మికులతో సమావేశం నిర్వహించి సంతకాల సేకరణ చేపట్టారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్, సీఐటీయూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడారు. 'అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చింది. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది. సమ్మె హక్కును కాలరాస్తున్నది. పిఎఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నదని' ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం అవలభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బేవరేజ్ స్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, రమేష్ , కోశాధికారి లక్ష్మీనారాయణ, ఏ లక్ష్మణ్, బండారి, శీను, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.


మాక్లూర్‌లో సంతకాల సేకరణ..

అడ్డదారికి అడ్డుకట్ట వేయరు..?

- అక్రమ రవాణాతో రాష్ట్ర ఖజానాకు గండి..
- చెక్‌పోస్ట్ తప్పించుకునేందుకు పెద్దతడుగూర్ రోడ్డుగుండా తరలుతున్న వందలాది లారీలు


పెద్దతడుగూర్ రోడ్డుగుండా అడ్డదారిలో మహారాష్ట్రకు వెళ్తున్న లారీలు

నవతెలంగాణ-మద్నూర్

అక్రమ రవాణాకు కేరాఫ్ అడ్రస్‌గా పెద్ద తడుగూర్ రోడ్డు మారింది. చెక్‌పోస్టును తప్పించుకునేందుకు పలువురు తమ లారీలను అడ్డదారి గుండా అక్రమంగా తరలిస్తున్నారు. దీంతో రాష్ట్ర ఖజానాకు వేలాది రూపాయలు గండిపడుతోంది. వివరాల్లోకి వెళ్తే.. రాష్ట్రానికి మద్నూర్ మండల కేంద్రం పూర్తిగా మారుమూల ప్రాంతంలో మహారాష్ట్రకు బార్డర్‌లో ఉంది. రాష్ట్ర సరిహద్దులో అంతర్రాష్ట్ర ఆర్టీవో శాఖ, ఎక్సైజ్ శాఖ, చెక్‌పోస్టులు జాతీయ రహదారి పై ఉన్నాయి. చెక్‌పోస్టు మీదుగా ఇరు రాష్ట్రాలకు రాకపోకలు సాగించే వాహనాలను స్థానిక అధికారులు తనిఖీ చేస్తూ మత్తు పదార్థాలు, నిషేధిత ఉత్ప్రేరకాలు రాష్ట్రంలోకి, రాష్ట్రం గుండా ఇతర చోటకు రవాణా చేయకుండా అడ్డుకుంటుంటారు. దీంతో పాటు అక్రమ రవాణా, వాహనాలు ఎలాంటి సరుకు తరలించడం, ఓవర్ లోడ్‌తో వెళ్లే జరిమానా విధిస్తూ రాష్ట్ర ఖజానాకు ఆదాయం వచ్చే అవకాశం వస్తుండే. దీంతో పాటు పన్ను చెల్లింపులు తదితరాలను చెక్‌పోస్టులో తనిఖీ చేస్తుంటారు. అయితే చెక్‌పోస్టు మీదుగా వెళ్లకుండా పలువురు వాహనదారులు అడ్డదారిలో లారీలను తరలిస్తున్నారు.

అడ్డదారి గుండా అక్రమ రవాణా

జాతీయ రహదారి మీదుగా కాకుండా మద్నూర్ మండల కేంద్రం నుంచి అడ్డదారిలో పెద్ద తడూగుర్ రోడ్డు గుండా మహారాష్ట్రలోని నాగరాల గ్రామం మీదుగా మహారాష్ట్రలోకి ప్రవేశిస్తున్నాయి. అటు నుంచి ఇటు ఈ రహదారి గుండా తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశి స్తున్నాయి. అడ్డుదారిపై అడ్డుకట్ట వేయలేకపోవడంతో రోజుకు రాత్రింబవళ్లు వందల సంఖ్యలో లారీలు దీనిగుండానే రాకపోకలు సాగిస్తూ రాష్ట్ర ఆదాయానికి గండి కట్టడమే కాకుండా నిషేధిత మత్తు పదార్థాలు, ఇతరాత్ర సరుకును గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. ఇప్పటికైనా చెక్‌పోస్టు అధికారులు స్పందించి పెద్దతడుగూర్ రోడ్డును అడ్డదారిగా చేసుకొని రాకపోకలు సాగిస్తున్న లారీలను అడ్డుకోవాలని, ఈ రోడ్డు మీద సైతం తనిఖీలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్మీ జవాన్లకు నివాళి


పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో కొవ్వొత్తులతో నివాళి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/వర్ని

2019 ఫిబ్రవరి 14నాడు పుల్వామా దాడిలో దేశ సేవలో అమరులైన ఆర్మి జవాన్‌లకు యువకులు నివాళి అర్పించారు. పెద్దకొడప్‌గల్, వర్ని మండల కేంద్రాల్లో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. రెండు నిమిషాల మౌనం పాటించి నివాళ అర్పించారు. ఈ కార్యక్రమంలోని గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

ఒక్క రేషన్ కార్డుకు ఒక్క మీటరే

- బకాయి బిల్లులు చెల్లిస్తేనే ఉచిత కరెంట్ స్కీమ్ వర్తింపు
- టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఎస్‌సి రవీందర్
- ఇంకా గైడ్‌లైన్స్ రానట్టు వెల్లడి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

విద్యుత్ వినియోగదారులు తమ పాత బకాయిలను చెల్లిస్తేనే నూతనంగా ప్రభుత్వం గృహ జ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు అర్హులవుతారని పాత బకాయిలను వెంటనే చెల్లించే విధంగా చూడాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ నిజామాబాద్ ఎస్సి రవీందర్ అన్నారు. ఒక్క రేషన్ కార్డుకు ఒక్క మీటర్‌కే ఈ పథకం కింద ఉచిత కరెంట్ వర్తించనున్నట్టు తెలిపారు. బుదవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామ పంచాయతీలో గృహజ్యోతి అమల్లో భాగంగా చేపట్టిన ఆన్‌లైన్ వివరాల నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సి రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంలో భాగంగా 2 ఉచిత విద్యుత్ సరఫరాకు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కొనసాగించాలని ఆదేశాల మేరకు ఇప్పటివరకు జిల్లాలో నాలుగు లక్షల 2వేల 560 ఉండగా ఇప్పటివరకు రెండు లక్షల 30 వేల వరకు గృహ జ్యోతిలో భాగంగా నమోదు చేసినట్టు తెలిపారు. వచ్చే నాలుగైదు రోజుల్లో పూర్తిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్టు తెలిపారు.

గృహజ్యోతి స్కీంలో భాగంగా ప్రభుత్వం నుంచి ఇంకా గైడ్‌లైన్స్ రాలేవని, అందుకుముందే వివరాల నమోదు పూర్తి చేస్తున్నట్టు తెలిపారు. అమలు ఎప్పటి నుండి వచ్చేది ఇంకా తేదీ ప్రకటించలేదన్నారు. వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుకు చివరి తేదీ అంటూ ఏమీ లేదని, ఒకవేళ ఎవరైనా నమోదు చేసుకోకుంటే విద్యుత్ సబ్‌స్టేషన్‌కు వెళ్లి సంబంధిత శాఖ అధికారులను కలిసి నమోదు చేయించుకోవాలని ఎస్సీ రవీందర్ సూచించారు. ఎవరికైనా ఒక మీటర్ మీద ఒకే ఫుడ్ సెక్యూరిటీ కార్డు వర్తిస్తుందని ఈ అవకాశాన్ని వినియోగదారుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గృహాలలో అద్దెకు ఉన్న సరే నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట డిచ్‌పల్లి ఏడి శ్రీనివాస్, ఇందల్ వాయి లైన్ ఇన్స్‌పెక్టర్ తాజుద్దీన్, సబ్ ఇంజనీర్ దివ్య, తిర్మన్‌పల్లి లైన్ మేన్ కపిల్, జాషువా తదితరులు ఉన్నారు.


వివరాల నమోదు పరిశీలిస్తున్న అధికారులు

సీనియర్‌లకు అంత సీన్‌లేదు

- ఎంపీ టికెట్‌పై అరవింద్ కామెంట్
- ఆత్మహత్యాయత్నం.. కవిత డైరెక్షన్‌లోనే అంటూ ఆరోపణ


మాట్లాడుతున్న ఎంపీ అరవింద్

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజల్లో ఉన్న నాయకులకే, ప్రజా ఆశీర్వాదం ఉన్న వారికే పార్టీ టికెట్ ఇస్తుందని.. పార్టీ టికెట్ ఆశిస్తున్న వారికి అంత సీన్ లేదని సీనియర్‌లను ఉద్దేశించి ఎంపీ అరవింద్ పరోక్షంగా కామెంట్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. తనకు టికెట్ ఇవ్వొద్దంటూ ఓ కార్యకర్త ఆత్మహత్యాయత్నం చేసిన విషయమై.. అదంతా కవిత డైరెక్షన్‌లోనే జరిగినట్టు ఆరోపించారు. ఆర్మూర్‌లో బీజేపీ నియోజకవర్గ కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డితో కలిసి బుధవారం ఎంపీ అఅరవింద్ ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు జవాబు ఇచ్చారు. బీజేపీ టికెట్ ఇవ్వొద్దంటూ ఆ పార్టీ కార్యకర్తలు చేపట్టిన నిరసనలు, ఓ కార్యకర్త ఆత్మహత్యాయత్నంపై ప్రశ్నించగా.. అదంతా కవిత డైరక్షన్ జరుగుతున్నట్టు ఆరోపించారు. కాగా పలువురు సీనియర్‌లు టికెట్ ఆశిస్తున్నట్టు ప్రశ్నించగా.. వారికి అంత సీన్ లేదంటూ కామెంట్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే సీనియర్‌లను పట్టించుకోవడం లేదని, ప్రత్యేకంగా తను ఒక వర్గం ఏర్పరుచు కున్నట్టు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సీనియర్‌లపై కామెంట్ చేయడం పట్ల పార్టీలో విబేధాలు పొడచూపే అవకాశం ఉంది. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి ,ప్రధాన కార్యదర్శి జివి నరసింహ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యామాద్రి భాస్కర్, పట్టణ అధ్యక్షులు ఉదయ్, నాయకులు ఆకుల రాజు, కలిగోట్ గంగాధర్, దుగ్గి విజయ్ ,మామిడిపల్లి చిన్నారెడ్డి, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

నటరాజ నృత్యానికేతన్ చిన్నారులకు గజ్జ పూజ

నవతెలంగాణ-ఆర్మూర్

నటరాజ నృత్యానికేతన్ నాట్య గురువు బాశెట్టి మృణాళిని ఆధ్వర్యంలో గజ్జ పూజ కార్యక్రమం తొమ్మిది మంది విద్యార్థులతో బుధవారం నిర్వహించారు. నృత్యానికేతన్ వ్యవస్థాపకులు మాడవేటి నారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో చిన్నారులకు గజ్జ పూజ కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

ఇసుక లోడింగ్ లొల్లి

- తమకే అవకాశం ఇవ్వాలని స్థానిక కూలీల డిమాండ్
- ఇతర గ్రామాల కూలీలు రావొద్దంటూ ఖండ్‌గాం వాసుల అడ్డగింత

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం ఖండ్ గాం - సిద్దాపూర్ గ్రామాల సరిహద్దులో ఉన్న మంజీర నదిలో నుంచి ఇసుక లోడింగ్ చేసే విషయంలో లొల్లి నెలకొంది. స్థానికులైన తమకే ఇసుక లోడింగ్‌కు అవకాశం కల్పించాలని, ఇతర గ్రామాల కూలీలను పిలవొద్దంటూ ఖండ్‌గాంలోని కూలీలు పట్టుబట్టారు. దీంతో బుధవారం ఇసుక రవాణా నిలిచిపోయింది. వివరాల్లోకి వెళ్తే..

ఇసుక లేక ఇండ్ల నిర్మాణాలు నిలిచిపోతుండటంతో వారంలో వారంలో రెండు రోజులు ఇసుక రవాణాకు రెవెన్యూ అధికారులు అనుమతించారు. డీడీలు చెల్లించి ట్రాక్టర్‌లతో ఇంటి నిర్మాణాదారులతో పాటు ఇతరులు ఇసుకను ఖండ్ గాం - సిద్దాపూర్ గ్రామాల సరిహద్దులో ఉన్న మంజీర నదిలో నుంచి తీసుకెళ్తుంటారు. రెండు రోజులే అవకాశం కల్పించడంతో ఎక్కువ మందికి డీడీలు ఉండటంతో సకాలంలో తరలించేందుకు కూలీల డిమాండ్ నెలకొనడంతో సమీప గ్రామాలైన సిద్దాపూర్, కల్దుర్కి ప్రాంతాలకు చెందిన కూలీలు కూడా ట్రాక్టర్‌లలో ఇసుక నింపడం మొదలు పెట్టారు. తమ గ్రామం నుంచి ఇసుక తరలిస్తున్నారని, కావున తమకే అవకాశం ఇవ్వాలని, ఇతర గ్రామాల వారు రావొద్దంటూ ఖండ్‌గాం గ్రామ కూలీలు పట్టుబట్టి ట్రాక్టర్‌లను అడ్డుకున్నారు. ఒక్కో ట్రాక్టర్ నింపేందుకు 600 రూపాయలు కూలీ తీసుకుంటారు. అయితే తమను పనిచేయనీవ్వకడంతో ఇతర గ్రామాల కూలీలు రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. కాగా ఇసుక తరలింపు నిలిచిపోయింది. ఇసుక నింపిన ట్రాక్టర్లను మంజీరా నది నుంచి కదల నిచ్చేది లేదంటూ పట్టుపట్టారు. ఇసుకకు వే బిల్లులు కోసం సొమ్ము చెల్లించిన నిర్మాణం దారులు కూలీలను బతిమిలాడినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. ఇసుక కొరతతో నిర్మాణాలు ఆగి పోతున్నాయని ట్రాక్టర్లను వదిలి వేయాలని పట్టు పట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.



ట్రాక్టర్‌లోకి ఇసుక లోడ్ చేస్తున్న కార్మికులు

అప్పట్లో ఒకే.. ఇప్పుడు కాదు

- వెంచర్‌లకు అనుమతులు లేవంటూ నోటీస్ బోర్డు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలో పలు గ్రామాల్లో అనుమతులు లేని వెంచర్లు తయారవుతున్నాయి. గ్రామపంచాయతీల అనుమతులు లేకుండా వెంచర్లు వేసినప్పటికీ సర్పంచుల పాలనలో అనుమతులు లేవంటూ హెచ్చరిక బోర్డులు ఎక్కడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. ప్రస్తుతం సర్పంచుల పాలన ముగియడం ప్రత్యేక అధికారుల పాలన రావడంతో అనుమతులు లేని వెంచర్ల లలో హెచ్చరిక బోర్డులు వెలిసిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. మద్నూర్ మండలంలో సర్పంచుల పాలనలో పలు గ్రామ పంచాయతీల పరిధిలో అక్రమ వెంచర్లు వెల్లువెత్తడమే కాకుండా జీపీ అనుమతులు లేకుండా ప్లాట్ల పేరుతో భారీ ఎత్తున విక్రయాలు కొనసాగించారు. అయినా సర్పంచుల పాలనలో అధికారులు పట్టించుకోలేదు. కానీ తాజాగా బోర్డులు ఏర్పాటు చేయడం గమనార్హం. అప్పట్లో హెచ్చరిక బోర్డులు కనిపించకపోగా.. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో అక్రమ వెంచర్లలో హెచ్చరిక బోర్డులు కనిపించడం పట్ల జీపీ పాలకవర్గాలు, అధికారులు వెంచర్‌వేసిన వారితో కుమ్మక్కయారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రస్తుతం మద్నూర్ మండలంలో అక్రమ వెంచర్లపైన సమగ్రమైన విచారణ జరిపిస్తే అనుమతులు లేకుండానే ప్లాట్ల రూపంలో లక్షల రూపాయల విలువచేసే ప్లాట్లు అమ్మకాలు ఏ విధంగా జరిగాయి..? వాటికి అనుమతులు ఎవరిచ్చారు..? రిజిస్ట్రేషన్లు ఎలా జరుగుతున్నాయో పకడ్బందీగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటే అక్రమ వెంచర్ల బండారాలు బయటకు వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. వెంచర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీకి 10 శాతం భూమి అప్పగించాలి. నిబంధనల ప్రకారం ప్లాట్లు వెయ్యాలి. రోడ్లు నీటి వసతి కరెంటు వసతి మురికి కాలువల నిర్మాణం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది. అలాంటివి ఏమీ లేకుండా పంచాయతీ పాలకవర్గాలతో కుమ్మక్కై అక్రమ వెంచర్ దారులు అక్రమంగా ప్లాట్లు అమ్మకాలు జరుపుతూనే ఉన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో అక్రమ వెంచర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారా లేదా కొన్ని రోజులు హడావుడి చేసి మళ్లీ మమ అనిపిస్తారా అనేది వేచి చూడాలి.


మండల కేంద్రంలోని ఓ వెంచర్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

డీఆర్‌డీఏ పీడీగా సాయాగౌడ్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్టు డైరెక్టర్‌గా డీ.సాయాగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్‌కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ అధికారులు, సిబ్బంది పీడీకి స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా పీడీగా కొనసాగిన చందర్ రాథోడ్ బదిలీ కాగా ఆయన స్థానంలో సాయాగౌడ్‌కు ప్రభుత్వం పోస్టింగ్ కల్పించింది.


కలెక్టర్‌కు బొకేను అందజేస్తున్న పీడీ

నేడు రేణుక ఎల్లమ్మ 15వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ పరిధిలోని మామిడిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో నేటి నుంచి ఈనెల 20 వరకు రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు బుధవారం గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు గురువారం కుంకుమార్చన, యజ్ఞం, 20న ఎల్లమ్మ దేవి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడునని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

రేపు పెర్కిట్ బ్రహ్మంగారి గుడి వార్షికోత్సవం..

పట్టణ పరిధిలోని పెర్కిట్ బ్రహ్మంగారి గుడి 7 వార్షికోత్సవ కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించనున్నట్టు అధ్యక్షులు కే బుచ్చన్న, కార్యదర్శి వెంకట్ స్వామి, కోశాధికారి గణేష్ బుధవారం తెలిపారు. పూజ కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించబడునని, విశ్వబ్రాహ్మణ కులస్తులు హాజరు కావాలని కోరారు.

ఢిల్లీ రైతు ఉద్యమంలో కోటపాటి


రైతులకు మద్దతు తెలుపుతున్న కోటపాటి

నవతెలంగాణ-ఆర్మూర్

ఢిల్లీ సరిహద్దుల్లో మోహరించి ఉన్న రైతులకు పసుపు రైతుల సంఘం అధ్యక్షులు దక్షిణ భారత రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షులు కోటపాటి నరసింహం నాయుడు సంఘీభావం తెలుపుతున్నట్టు ఒక ప్రకటనలు తెలిపారు. పసుపు రైతుల కోసం స్వయంగా పోలీసు వలయాన్ని ఛేదించుకొని అనేక బస్సులు, ట్రాక్టర్లు, ఆటోలద్వారా అక్కడికి వెళ్లి సంఘీభావం తెలియజేశారు. ఇది పంజాబ్ హర్యానా బార్డర్ లోని సంగ్రూరు వద్ద రైతు ఉద్యమంలో పాల్గొని తెలంగాణ తరపున వాళ్లకు సంపూర్ణ మద్దతును తెలియజేశారు. రైతులు చేస్తున్న ఉద్యమం కనీసపు మద్దతు ధరల చట్టం వెంటనే పార్లమెంట్లో ప్రవేశపెట్టాలన్నారు. ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ఇచ్చిన రికమండేషన్ ప్రకారం 50శాతం అదనంగా గిట్టుబాటు ధర చెల్లించే విధంగా చట్టం చేయాలన్నారు. గతంలో రైతుల మీద పెట్టిన కేసులు ఉపసంహరించాలని తెలిపారు. మూడు ప్రధాన డిమాండ్ల కోసం ఆందోళన జరుగుతుందని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనేక నిర్బంధాలు విధిస్తూ రైతు ఉద్యమాన్ని చెదరగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. రాజకీయాల అతీతంగా సంయుక్త కిసాన్ మోర్చా చేపట్టిన ఆందోళనలో వేలాదిమందిని రైతులను హర్యానా బార్డర్లో నిలిపివేశారన్నారు. హర్యానాలో బీజేపీ ప్రభుత్వం ఉంది కాబట్టి ఇక్కడే ఆపేశారని తెలిపారు.

ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం సైతం సందర్శించారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సి) నిర్వహిస్తున్న విషయం విదితమే ఈ మేరకు కలెక్టర్ బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్ల పనితీరు పరిశీలన కోసం ఈసీఐఎల్ ఇంజినీర్లు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్‌సి ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించారు. అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదంకోసం వేలాదిగా కార్మికులు తరలి రావాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) నాయకులు కోరారు. బుధవారం శ్రామిక భవన్, కోటగల్లిలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ... సార్వత్రిక సమ్మె సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభకు బీడీ కార్మికులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలుగా పాలిస్తున్నా ఎన్నోఏళ్ల పోరాడి సాధించుకున్న హక్కులను కూడా కాలరాస్తూ 04 కార్మిక వ్యతిరేక కోడ్ లను తీసుకువచ్చిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించిందన్నారు. బీడీ పరిశ్రమను నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ - మతతత్వ విధానాలను ప్రతిఘటించాలన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిద్దామన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ధర్నా చౌక్ వరకు జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందన్నారు. బీడీ కార్మికులు, రైతులు, రైతు కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, నాయకులు కే.గంగాధర్, డి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వీర జవాన్లకు నివాళి

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామంలో బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరి 14 నాడు పుల్వామా దాడిలో మరణించిన వీర జవాన్లకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జై భారత్ యూత్ అధ్యక్షులు సాయిరాం మాట్లాడుతూ భారత దేశ సరిహద్దే తల్లి, చెల్లి, ఇల్లు అనుకుని ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధంగా ఉన్న ప్రతి ఒక్క సైనికుడికి పాదాభివందనం అన్నారు. కార్యక్రమంలో విలేజ్ కమిటీ అధ్యక్షుడు నరేష్ రెడ్డి, వీడిసి మెంబర్స్, బేడ్ల శ్రీకాంత్ , మాజీ వీడిసి అధ్యక్షులు సత్యనారాయణ, బజరంగ్ దళ్ మంచిప్ప శాఖ అధ్యక్షులు వేణు చారి,ఉపాధ్యక్షులు ఉలెంగ సాగార్, వికాస్, కార్యదర్శి బడవత్ సుమన్, యువకులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా అడ్మిషన్లు చేస్తున్న అల్ఫోర్స్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- డిఐఈఓకి ఏఐఎఫ్డిఎస్, ఏఐఎఫ్బి , ఏఐఎస్బి నాయకుల వినతి



నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రభుత్వ అనుమతి లేకుండా నిజామాబాద్ నగరంలో నిర్మాణ దశలో ఉన్న బిల్డింగ్ చూపిస్తూ అక్రమంగా అడ్మిషన్ చేస్తున్న ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల యాజమాన్యంపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం డిఐఈఓకి ఏఐఎఫ్బి, ఏఐఎఫ్డిఎస్, ఏఐఎస్బి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాజుగౌడ్, ఏఐఎఫ్డిఎస్ జాతీయ కన్వీనర్ మేత్రి రాజశేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా కేవలం నిర్మాణ దశలో ఉన్న బిల్డింగును చూపిస్తూ ఆల్ ఫోర్స్ కళాశాల యాజమాన్యం కోచింగ్ సెంటర్ పేరు చెప్పుతూ అక్రమంగా జూనియర్ కళాశాల అడ్మిషన్లను ప్రారంభిస్తుందని తెలిపారు. అన్ని ఆధారాలతో డీఐఈఓకు వినతి పత్రాన్ని అందజేశామన్నారు. వారు తెలిపారు. కనీస సౌకర్యాలు లేకుండా నాసిరకమైన భవనాన్ని నిర్మిస్తున్న ఆల్ఫోర్స్ యాజమాన్యంపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే ఉద్యమాలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు యశ్వంత్, అంకుష్, ఏఐఎఫ్డిఎస్ నాయకులు గోపాల్, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఎంపీడీవోలకు స్వాగతం

- బాధ్యతలు స్వీకరించిన పలువురు ఎంపీడీవోలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

మోర్తాడ్: మండల ప్రజా పరిషత్ అధికారిగా బుధవారం తిరుమల బాధ్యతలను స్వీకరించారు. ఆదిలాబాద్ జిల్లా నుండి బదిలీపై వచ్చిన ఆమె బాధ్యతలు స్వీకరించగా మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఆమెని ఘనంగా సన్మానించారు.

ఇందల్‌వాయి ఎంపిడిఓగా అనంతరావు బాధ్యతల స్వీకరణ

డిచ్‌పల్లి: ఇందల్‌వాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అనంతరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లాలోని భిక్కనూర్ నుండి ఇందల్‌వాయి మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. వీధుల్లో చేరిన ఎంపిడిఓకు కార్యలయ సిబ్బంది స్వాగతం పలికి పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇందల్ వాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేసని రాములు నాయక్ నిర్మల్ జిల్లాలోని ముధోల్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు మాట్లాడుతూ వచ్చే వేసవిలో త్రాగు నీటి కి ప్రజలు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా చర్యలు చేపడతామని, ఏ సమస్య ఉన్న నేరుగా ప్రజలు వచ్చి కలవాలని సూచించారు. అందరి సహాయ సహకారాలతో మండలాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విమలా దేవి, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


డిచ్‌పల్లి : ఎంపీడీవోను సన్మానిస్తున్న సిబ్బంది

కమ్మర్ పల్లి ఎంపీడీవోగా రాజా శ్రీనివాస్

కమ్మర్‌పల్లి: కమ్మర్ పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రాజ శ్రీనివాస్ బుధవారం వీధుల్లో చేరారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ ఎంపీడీవోగా కొనసాగిన ఆయన బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా కొనసాగిన సంతోష్ రెడ్డి కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బదిలీపై వెళ్లారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నూతన ఎంపీడీవో పేర్కొన్నారు. ఆయనకు సూపరిండెంట్ మైలారం గంగాధర్, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

జక్రాన్‌పల్లి ఎంపీడీవోగా సతీష్ కుమార్


భీంగల్ : ఎంపీడీవో


భీంగల్ : తహసీల్దార్


ధర్పల్లి : ఎంపీడీవో

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి ఎంపీడీవోగా సతీష్ కుమార్ బుధవారం బాధ్యతలను చేపట్టారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలో పనిచేసిన సతీష్ కుమార్ బదిలీపై జక్రాన్‌పల్లికి వచ్చారు.

ముప్కాల్ ఎంపీడీవోగా ముజాఫరొద్దీన్

ముప్కాల్: ముప్కాల్ ఎంపీడీవోగా ముజాఫరొద్దీన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి జిల్లా కంకిడి మండల ఎంపీడీవో గా విధులు నిర్వహించి బదిలీపై వచ్చారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీఓ భరత్ చంద్ర, పంచాయతీ సెక్రటరిలు విజయ్ కుమార్, శ్రీనివాస్, భరత్ స్వరూప్, హన్మాండ్లు, శంకర్, గౌతమి, రాజ్యలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ నవీన్, జూనియర్ అసిస్టెంట్ నితిన్, సాయన్న, ఉదయ్, ఎంపీపీ భర్త బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ధర్పల్లి ఎంపిడిఓగా అడ్డగుల్ల బాలకృష్ణ

ధర్పల్లి: మండల అభివృద్ధి అధికారిగా బుధవారం అడ్డగుల్ల బాలకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈయన మాచారెడ్డి మండలం నుండి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపిడిఓ కొండా లక్ష్మణ్ ఆదిలాబాదుకు బదిలీపై వెళ్లారు.

నూతన తహసిల్దార్, ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

భీంగల్: భీంగల్ నూతన తహసిల్దార్‌గా శ్రీలత, ఎంపీడీవో గా సంతోష్ కుమార్ బుధవారం భాద్యతలు చేపట్టారు. నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేసిన శ్రీలత భీంగల్‌కు బదిలీపై రాగా ఇక్కడ పనిచేసిన వెంకటరమణ డొంకేశ్వర్ మండలానికి బదిలీపై వెళ్లారు. జగిత్యాల జిల్లా రాయికల్ ఎంపీడీవోగా పనిచేసిన సంతోష్ కుమార్ భీంగల్ కు బదిలీపై రాగా, ఇక్కడ పనిచేసిన రాజేశ్వర్ కామారెడ్డి జిల్లా గాంధారికి బదిలీపై వెళ్లారు.


కమ్మర్‌పల్లి ఎంపీడీవో...


జక్రాన్‌పల్లి ఎంపీడీవో


ముప్కాల్ : ఎంపీడీఓను సన్మానిస్తున్న పలువురు


మోర్తాడ్ : ఎంపీడీఓను సన్మానిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది

తహసీల్దార్‌ల బాధ్యతల స్వీకరణ

- స్వాగతం పలికిన కార్యాలయం సిబ్బంది

నవతెలంగాణ-విలేకరులు

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మండల తహాల్దార్‌గా కిరణ్మయి బుధవారం బాధ్యతలు చేపట్టారు. నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో సూపరింటెంట్‌గా పనిచేసి నిజామాబాద్ కలెక్టరేట్‌కు బదిలీపై వచ్చారు. జక్రాన్‌పల్లి తహసీల్దార్‌గా పనిచేయాలని ఆదేశాలు రావడంతో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పూలబొకేను అందజేస్తూ స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ గోపాల్, జూనియర్ అసిస్టెంట్ నవీన్, ఆపరేటర్లు పాల్గొన్నారు

మోపాల్: తహసిల్దార్‌గా కె.రామేశ్వర్ బాధ్యతలు చేపట్టారు. పార్లమెంటు ఎలక్షన్లో బదిలీలో భాగంగా సిద్దిపేట్ ఆడియో ఆఫీస్ నుంచి ఇక్కడికి రావడం జరిగిందని ఆయన తెలిపారు అలాగే ఇక్కడ ఉన్న ఎమ్మార్వో ఖాజా కుతుబుద్దీన్ బోధన్ ఆర్డిఓ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. డిప్యూటీ తహసిల్దార్‌గా రాజేశ్వరి ఇక్కడికి వచ్చారు. ఆమె అదిలాబాద్ జిల్లా నుండి ఇక్కడ బదిలీ అయ్యారు.


జక్రాన్‌పల్లి: తహసీల్దార్‌కు బొకేనే అందజేస్తున్న సిబ్బంది




ఆర్మూర్, మోపాల్ తహసీల్దార్లు

ఆర్మూర్: పట్టణ తహసిల్దారుగా కె గజానను బుధవారం బాధ్యతలు స్వీకరించినారు. ఇక్కడ పనిచేసిన శ్రీకాంత్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఏవోగా బదిలీపై వెళ్ళినారు. నిర్మల్ జిల్లా నుండి బదిలీపై వచ్చిన గజాన ను బాధ్యతలు స్వీకరించినారు.

బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ అంకిత్


కలెక్టర్‌కు బొకేను అందజేస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా (స్థానిక సంస్థలు) అంకిత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా కొనసాగిన చిత్రామిశ్రాను ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ గా బదిలీ చేస్తూ ఆమె స్థానంలో అక్కడ పనిచేసిన 2019 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అంకిత్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా వచ్చారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

ట్రాన్స్‌జెండర్లపై భౌతిక దాడులను అరికట్టాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్
- ఏసీపీకి వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలో ట్రాన్స్ జెండర్లపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) కిరణ్ కుమార్ వినతి పత్రం బుధవారం సమర్పించారు. వెంటనే స్పందిస్తూ పసి పిల్లలను ఎత్తుకెళ్లే వారినే అపోహతో అమాయకులపై దాడులు జరుగుతున్నాయని, దీనిపై అవేర్నెస్ కోసం తాము కూడా అనేక ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఎక్కడైనా ఘటన జరిగిన 100 కు ఫోన్ చెయ్యండి.. వెంటనే స్పందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు ఎన్నో సంవత్సరాలుగా నిజామాబాద్‌లో నివసిస్తున్నారని, ప్రజలు వాళ్లని ఎంతో ఆదరిస్తూ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. వారిలో కొంతమంది భిక్షాటన కూడా చేస్తున్నారని, శుభకార్యాలకు కూడా వారిని ఆహ్వానిస్తారని అన్నారు. చిన్నపిల్లల్ని ఎత్తుకెళుతున్నారనే ప్రచారాలను నమ్మి భయంతో వారిపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, వారు బతుకు తెరువు కోసం గ్రామాల్లో గల్లీల్లో తిరుగుతుంటారని అన్నారు. పిల్లల్ని ఎత్తుకెళ్తున్నారని అపోహతో ఈమధ్య ఆలూరు మండలం దేగం గ్రామంలో ట్రాన్స్ జెండర్ ను ఆధార్ కార్డు లైసెన్స్ కార్డు చూపించిన నమ్మలేకపోయారని తెలిపారు. చివరికి దిక్కుతోచని పరిస్థితిల్లో బట్టలు విప్పి కూర్చున్నారని, తరువాత గ్రామ పెద్దలు జోక్యం చేసుకొని విడిపించారని అన్నారు. ఈమధ్య నిజామాబాద్‌లో మతి స్థిమితం లేక తిరుగుతున్న వ్యక్తిని పట్టుకొని కొట్టడంతో చనిపోయారన్నారు. దాడులతో ట్రాన్స్ జెండర్లు ఇంటికే పరిమితం కావడంతో జీవనం గగనమయిందని తెలిపారు. వీరిపై ఈ అపోహ పోయేలా ప్రచారం, అవగాహన కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ట్రాన్స్ జెండర్ల వద్ద ఆధార్ కార్డులు ఉన్నా పిల్లల్ని ఎత్తుకెళ్లేవారిగా కావాలనే కొందరు సోషల్ మీడియాలో కూడా ప్రచారం చేస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్‌ల అధ్యక్ష, కార్యదర్శులు గంగా, జరీన, అలక, రక్ష, ఎం. శ్యామల, హారతి, లతా, ప్రియ పాల్గొన్నారు.


ఏసీపీకి వినతిపత్రం అందజేస్తున్న నూర్జహాన్

అనాథ శవానికి అంత్యక్రియలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కొన్ని రోజుల క్రితం ఆర్మూర్‌లో ప్రధాన రహదారి పై గుర్తు తెలియని ఓ అనాథ అనారోగ్యంతో ఉండగా అక్కడి స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వైద్యసేవల నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారనిని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తెలిపారు.

చికిత్స పొందుతూ వారం రోజుల క్రితం మరణించారని, సంబంధించినవారు ఎవరు రాకపోవడంతో అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించామని ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ కోరారు. మంగళవారం దేవి థియేటర్ పక్కన గల సార్వజనిక్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇందూరు యువత కార్యవర్గం కాసుల సాయితేజ, మద్ది గంగాధర్, జయదేవ్, అలాగే ఆర్మూర్ పోలిస్ సిబ్బంది వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా నాగోళ్ళ లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బిజెపి అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా నాగోళ్ళ లక్ష్మీనారాయణను నియమించినట్టు జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి తెలిపారు. భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో 26 ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న నాగోళ్ళ లక్ష్మీనారాయణని నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ గా నియమించినట్టు తెలిపారు. నాగోళ్ళ లక్ష్మీనారాయణ కార్యకర్త నుండి మొదలైన వారి ప్రయాణం బీజేవైఎం నాయకులుగా, బిజెపి మండల అధ్యక్షులుగా, జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృశ్య పార్టీ సంస్థగత కో ఆర్డినేటర్ గా పూర్తి బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందన్నారు. నాగోళ్ళ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్‌లో కాషాయ జెండా ఎగురవేయడానికి నావంతు కృషి చేస్తానని అన్నారు.

పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళి


నివాళులర్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ విద్యార్థి సేన ఆధ్వర్యంలో పుల్వామా దాడి ఘటనలో మరణించిన వీర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీర జవాన్ల మతికి మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు లోకేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి తహసీల్దార్‌గా జి.సునీత


బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి తహసీల్దార్‌గా జి.సునీత బుధవారం బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ ప్రభాకర్ డిచ్‌పల్లికి బదిలీ కావడంతో బుధవారం బాధ్యతలను తాడ్వాయి మండలం నుంచి బదిలీపై వచ్చిన జి.సునీతకు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి విండో అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్, జిల్లా డెలిగేట్ ఎంపీటీసీ కొట్టం మనోహర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు షాహిద్ తదితరులు నూతన తహసీల్దార్‌కు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తహసీల్దార్ సునీత మాట్లాడుతూ.. మండల అభివద్ధి కోసం వంతు కషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలు

- ఘనస్వాగతం పలికిన సిబ్బంది

నవతెలంగాణ-విలేకరులు

రాష్ట్ర ప్రభుత్వం ఎంపీడీవోల బదిలీలు చేపట్టిన విషయం తెలిసిందే. కాగా.. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని పలు మండలాలకు నూతన ఎంపీడీవోలుగా బుధవారం బాధ్యతలు చేపట్టారు. వారికి కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. తమ పరిధిలోని మండలాల అభివృద్ధికి కృషి చేస్తామని నూతన ఎంపీడీవో స్పష్టం చేశారు.

బోధన్ ఎంపీడీవోగా వెంకటేష్ జాదవ్..

బోధన్ :బోధన్ మండల ఎంపీడీవోగా వెంకటేష్ యాదవ్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల ఎంపీడీవోగా పనిచేసిన వెంకటేష్ జాదవ్ బదిలీపై బోధన్ మండలానికి వచ్చినట్లు ఆయన తెలిపారు.

గాంధారి ఎంపిడివోగా రాజేశ్వర్ బాధ్యతలు స్వీకరణ..

గాంధారి :గాంధారి మండల నూతన ఎంపీడీవోగా ఎల్.రాజేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో ఎంపిఓ రాజ్ కిరణ్‌రెడ్డి, సూపరింటెండెంట్ విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ దేవరావ్, శరత్, పంచాయతీ సిబ్బంది, గాంధారి గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులున్నారు.

రెంజల్ ఎంపీడీవోగా శంకర్

రెంజల్ :మండల ఎంపీడీవోగా శంకర్ బాధ్యతలు స్వీకరించారు. ప్రజల సహాయ సహకారాలతో మండల అభివద్ధికి కషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎడపల్లి ఎంపీడీవో గోపాలకష్ణ, రెంజల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎంపీఓ గౌస్‌ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వర్ని ఎంపీడీవోగా రాజేశ్వర్..

వర్ని :వర్ని మండల అభివద్ధి అధికారిగా జి.వెంకటేశ్వర్లు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీవో చందర్ పంచాయతీ కార్యదర్శులు ఆయన శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు. మోస్రా మండల ఎంపీడీవోగా కె.ప్రవీణ్, రుద్రూర్ మండల ఎంపీడీవోగా సురేష్‌బాబు ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. కార్యక్రమంలో పలు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

సదాశివనగర్ ఎం.పి.డి.ఓగా సంతోష్‌కుమార్..

సదాశివనగర్ :మండల పరిషత్ అభివద్ధి అధికారిగా సంతోష్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సదాశివనగర్‌లో విధులు నిర్వహించిన ఎంపీడీఓ కొండ లక్ష్మీ సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు బదలీ కాగా.. ఆమె స్థానంలో నూతన ఎంపిడిఓ సంతోష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. మండల అభివద్ధికి కృషి చేస్తానని నూతన ఎంపిడిఓ తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఎంపిడిఓను కలిసి అభినందనలు తెలిపారు.


సదాశివనగర్ : బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను సన్మానిస్తున్న పలువురు


బోధన్ : బాధ్యతలు చేపడుతున్న ఎంపీడీవో


గాంధారి : నూతన ఎంపీడీవోకు సన్మానం


రెంజల్‌లో...


వర్నిలో..

నూతన ఎస్సైకి సన్మానం


నూతన ఎస్ఐని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-పిట్లం

మండల నూతన ఎస్ఐగా నిరేష్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆయనను మండలంలోని మద్దెల్‌చెర్వు, గౌరారం, బొల్లక్‌పల్లి గ్రామాల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కషి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో మద్దెల చెర్వు గ్రామ యూత్ అధ్యక్షులు బుర్రి విట్టల్, గైని సురేష్, బైరి శ్రీనివాస్‌గౌడ్, గౌరారం యూత్ అధ్యక్షులు మహేష్ గుప్తా, బొల్లక్‌పల్లి గ్రామ అధ్యక్షులు నారా రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతరామాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజలు నిర్వహిస్తున్న పైడి ఎల్లారెడ్డి

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ ఆలయాన్ని ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతా రామాంజనేయ ఆలయం వద్ద అయోధ్య రామాలయం శ్రీరాముని ప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సాయికుమార్, గాంధారి సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మమ్మాయి సంజీవ్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు సాయిబాబా, సీతారామాంజనేయ ఆలయ కమిటీ అధ్యక్షులు మహేష్, ప్రముఖ వ్యాపారవేత్త తాటి దర్శన్, సీతా రామాంజనేయ ఆలయ నిర్మాణ కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ పెండింగ్ రైతులు ఈకేవైసి నమోదు చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విస్తీర్ణ అధికారి

నవతెలంగాణ-పిట్లం

పీఎం కిసాన్ పెండింగ్ ఉన్న రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారి సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని అల్లాపూర్ గ్రామ రైతులకు పిఎం కిసాన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిఎం కిసాన్ రైతుల ఖాతాలో 15 విడతలుగా జమ అయినప్పటికీ పెండింగ్ ఉన్న రైతులకు తదుపరి పీఎం కిసాన్ విడతలు రావాలంటే తప్పనిసరిగా అందుబాటులో గల మీసేవ కేంద్రాలలో, సిఎస్సి సెంటర్ల ద్వారా రైతులు నేరుగా తమ ఆధార్ కార్డుతో నమోదు చేసుకోవాలని అన్నారు. ఇతరాత్ర సమస్యలు ఏమైనా ఉంటే తప్పకుండా వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మస్నారెడ్డి రైతులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్లతో రోడ్లు ధ్వంసం

- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత


వినతిపత్రాన్ని అందజేస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామం నుంచి బోర్గం బైపాస్ రోడ్డు ద్వారా అక్రమంగా ఇసుక టిప్పర్లు ప్రయాణించడంతో పొలాలకు వెళ్లే రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని కందకుర్తి గ్రామానికి చెందిన రైతులు తహసీల్దార్ రామచందర్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఇటీవల ఈ రోడ్డు మరమ్మతుల కోసం రెండు లక్షల రూపాయల మొరం పనులు చేపట్టినప్పటికీ, అక్రమ ఇసుక టిప్పర్లు నడుస్తూ ఉండడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడుతున్నాయని, తద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు వాపోయారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇసుక తరలిపోకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయిలు, మాజీ ఉపసర్పంచ్ డి.యోగేష్, సురేష్, ఖలీద్గ్‌బేగ్, సాజిద్ బేగ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వరి పరిశీలన


వరి పంటను పరిశీలిస్తున్న ఏవో

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని రాఘవపల్లి గ్రామంలో బుధవారం వరి పంట పొలాలను ఏవో విజయ శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలు కాండం తొలిచే పురుగు ఉధతి కనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. కాండం తొలిచే పురుగు నివారణకు కాట్ అఫ్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పీ మందును ఎకరాకు నాలుగు గ్రాములు రెండు వందల లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని లేదా క్లోరంట్రాల్ నీలిప్రోలు 60 మిల్లీలీటర్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కాండం తొలుచు పురుగు నుంచి నివారణ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. రైతులకు ఏమైనా సందేహాలుంటే ఆయా గ్రామాల్లో లోపల ఉండే ఏఈవోలకు సంప్రదించి మందులను వాడాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి గ్రామ రైతులు ఉన్నారు.

త్రిలింగ రామేశ్వర ఆలయంలో ఆర్డీఓ ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న ఆర్డీవో

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

వసంత పంచమి సందర్భంగా తాండూర్ గ్రామంలో గల త్రిలింగ రామేశ్వర ఆలయంలో ఎల్లారెడ్డి ఆర్‌డిఓ ప్రభాకర్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన మహెూన్నత దేవాలయంలో పూజలు నిర్వహించడం తమ అదష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

జిల్లా స్థాయి స్పెల్ విజార్డ్‌లో గాంధారి విద్యార్థిని నీల పావని ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-గాంధారి

జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) కామారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలను ఘనంగా నిర్వహించారు. స్పెల్ విజార్డ్‌లో గాంధారి ఉన్నత పాఠశాల విద్యార్థిని నీల పావని ప్రథమస్థానం పొంది ఉమ్మడి నిజామాబాద్ జిల్లాస్థాయి పోటీలకు ఎన్నికైంది. గెలుపొందిన విద్యార్థిని నీలపావని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.రాజు అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. గైడ్ టీచర్ ఎస్.కె.మన్సూర్, ప్రధానోపాధ్యాయులు శ్రీరంగా వెంకటేశ్వర్‌గౌడ్, విద్యార్థిని నీల పావనిని అభినందించారు. ఈ విజయం పట్ల ఉపాధ్యాయ బందం హర్షం వ్యక్తం చేశారు.

సెల్‌ఫోన్ రికవరీలో కామారెడ్డి జిల్లా మొదటి స్థానం

- జిల్లా ఎస్పీ సింధు శర్మ

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణా రాష్ట్రంలోనే సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా సెల్‌ఫోన్ రికవరీలో కామారెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉందని జిల్లా ఎస్పి సింధు శర్మ బుధవారం ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లాలో పడిపోయిన, దొంగిలించబడిన మొబైల్ ఫోన్ల యజమానులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం, ఈ విషయంలో సీఈఐఆర్ అప్లికేషన్‌లో పోయిన మొబైల్ ఫోన్‌లను నమోదు చేయగా ఇప్పటికే జిల్లావ్యాప్తంగా 1053 మొబైల్ ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు వివరించారు.

సబ్ డివిజన్ వారిగా వివరాలు..

బాన్సువాడ సబ్ డివిజన్‌లో 442, కామారెడ్డి సబ్ డివిజన్‌లో 398, ఎల్లారెడ్డి సబ్ డివిజన్‌లో 213 సెల్‌ఫోన్ రికవరీలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలో కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం మొదటి స్థానంలో ఉన్నదని పేర్కొన్నారు. కమిషనరేట్స్‌తో కలిపి కామారెడ్డి జిల్లా ఐదవ స్థానంలో ఉన్నదని, కామారెడ్డి జిల్లాలో సెల్‌ఫోన్ రికవరీలో బాన్సువాడ పోలీసుస్టేషన్ మొదటి స్థానంలో ఉండగా కామారెడ్డి రెండవ స్థానంలో ఉందని పేర్కొన్నారు. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో తెలియజేసి సీఈఐఆర్ అప్లికేషన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విషయంలో సెల్‌ఫోన్ రికవరీకి కషి చేసిన సిబ్బందిని అభినందించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.


రికవరీ చేసిన సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న దృశ్యం

పట్టుకున్న పీడీఎస్ బియ్యం వేలం పాట

నవతెలంగాణ-రెంజల్

మండలంలో గతంలో అక్రమంగా లారీ, ఆటోలో, అక్రమంగా తరలించిన పిడిఎస్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని మంగళవారం వేలంపాట నిర్వహించినట్లు తహసీల్దార్ రామచందర్ పేర్కొన్నారు. 2021లో ఆటోపై ఏడు క్వింటాళ్ల 60 కిలోల బియ్యం అక్రమంగా తరలిస్తుండగా, వాటిని స్వాధీనం చేసుకున్నామని అలాగే 2023లో కందకుర్తి వద్ద 324.70 కిలోల బియ్యం లారీని స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేలంపాట నిర్వహించగా, వాజిద్‌ఖాన్, ఆసిఫ్‌ఖాన్ అనే ఇద్దరు ఈ బియ్యాన్ని వేలంపాటలో దక్కించుకున్నారని తెలిపారు. 324.70 క్వింటాళ్ల బియ్యానికి వాజిద్‌ఖాన్ 8 లక్షల 586 రూపాయలకు, ఆసిఫ్‌ఖాన్ 7.60కిలోల బియ్యాన్ని 17వేల 860 రూపాయలకు దక్కించుకున్నారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని అత్యధిక రేటు ప్రభుత్వానికి దక్కిందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి అశ్వక్ హైమద్, సీనియర్ అసిస్టెంట్ అలియా బేగం వేలంపాటలో పాల్గొన్నారు.


బియ్యం వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

పదిలో 100 శాతం ఉత్తీర్ణతతో అత్యుత్తమ మార్కులు సాధించాలి

నవతెలంగాణ-దోమకొండ

మండలంలోని సీతారాంపల్లి గ్రామంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను బుధవారం జడ్పిటిసి తీగల తిర్మల్‌గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో ఉపాధ్యాయులు సమన్వయతో ఉంటూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. జిల్లాలోనే సీతారాంపల్లి కస్తూర్బాగాంధీ పాఠశాల ఉత్తీర్ణత శాతం మొదటి స్థానంలో ఉండడానికి, ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఆడపిల్లల పాఠశాల కాబట్టి ఒక కుటుంబంలో భావించి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అనే తేడా లేకుండా సమన్వయంతో ఉండి వచ్చే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. పాఠశాలలో గత వారం రోజుల క్రితం పీఈటీ, ప్రిన్సిపాల్ ఒకరిపై ఒకరు చేసుకున్న ఫిర్యాదుల పట్ల డిఇఓ రాజుతో మాట్లాడారు. మళ్లీ అలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని డీఈఓను కోరారు. తిరిగి అలాంటి ఘటనలు పునరావృతమైతే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను బదిలీ చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాంపల్లి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మమత పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెడ్పీటీసీ

రేపటి దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య

నవతెలంగాణ-కోటగిరి

దేశ వ్యాప్తంగా రేపు(శుక్రవారం) జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోటగిరి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఈనెల 16న నిర్వహించే సార్వత్రిక సమ్మె పోస్టర్లను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న సమ్మె నిర్వహిస్తున్నామని, మండలంలోని కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పది సంవత్సరాల కేంద్ర ప్రభుత్వ పాలనలో 104 సంవత్సరాలుగా కార్మికుల పోరాడి సాధించుకున్న 44 చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేశారని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా, కనీస వేతనాలు చేయకుండా అన్యాయం చేస్తున్నారని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు జరగకుండా, కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయకుండా, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించకుండా ప్రజలపై భారాలను మోపే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కార్మికుల కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, పిఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యూటీ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెలో కోటగిరి మండలంలోని కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.



డిపిఓగా తరుణ్ కుమార్ చక్రవర్తి బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) తరుణ్ కుమార్ చక్రవర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాద పూర్వకంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందిని పరిచయం చేసుకున్నారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీపీవో

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని నారాయణపేట్, పడకల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో బుధవారం ఎంపీ అరవింద్, బీజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవం కూడా ఉంటుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. అనంతరం ఎంపీ అరవింద్‌కు మండల సీనియర్ నాయకుడు దత్తాత్రేగౌడ్ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ , జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు కిసాన్ నాయక్, బిజెపి మండల అధ్యక్షుడు వేంపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు జై గంగారెడ్డి, మండల బిజెపి సీనియర్ నాయకుడు దత్తాత్రేగౌడ్, నాయకులు పాల్గొన్నారు.



జన ఔషధీయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపి

నవతెలంగాణ-నిజామాబాద్

ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీయ కేంద్రాన్ని ఎంపీ ధర్మపురి అరవింద్ బుధవారం మెండోరా మండల కేంద్రంలో బుధవారం ప్రారంభించారు. జన ఔషధీయ కేంద్రాన్ని ఏర్పాటుచేసిన నోముల సాయిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. రోగులకు మెరుగైన సేవలు అందజేయాలని కోరారు. అనంతరం గ్రామంలోని శివకేశవ పర్టిలైజర్ ను సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు , కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని చిక్లి గ్రామంలో చెరువులు కబ్జాకు గురైనయని వాటిని స్వాధీనం చేసుకొని నిందితులపై చర్యలు తీసుకోవాలని గ్రామ కమిటీ అధ్వర్యంలో తహశీల్దార్ షబ్బీర్‌కు వినతి పత్రం బుదవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ఒడ్డే కుంట, రంగయ్య కుంట శిఖం భూమి కబ్జాకు గురైందని తెలిపారు. దానిని సర్వే చేసి కబ్జా దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ చెరువులో నుంచి మొరం తవకలు చేస్తున్నారని పిర్యాదు చేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు ముత్తన్న, రాములు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జాతర ఉత్సవాలు



బోనాలతో వెళ్తున్న ముదిరాజ్ కులస్తులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోన సముందర్ గ్రామంలో బుధవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ముదిరాజ్ సంఘం నుండి డప్పు చప్పులతో, పోతరాజుల విన్యాసాలతో మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించి నర్సాపూర్ గ్రామ శివారులో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో బోనాలు అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వసంత పంచమి రోజున పెద్దమ్మతల్లి జాతర ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. .ఈ జాతర ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు బోగం అమర్, ఉపాధ్యక్షులు పిల్లల నడపన్న, క్యాషియర్ జిన ఇంద్రయ్య, కట్ట నరసయ్య, ఎక్కడదేవ్ నరసయ్య, విష్ణు, ముదిరాజు సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఎంపీడీవోకు ఘన సన్మానం



బదిలీఅయిన ఎంపీడీఓను సన్మానిస్తున్న కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది

నవతెలంగాణ -బాల్కొండ

బాల్కొండ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన సంతోష్ కుమార్ కామారెడ్డి జిల్లా సదాశివ్ నగర్‌కు బదిలీ అయ్యారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు బదిలీపై వెళ్లిన ఎంపీడీవోను ఘనంగా సన్మానించారు.

ఎంపీడీవోగా విజయభాస్కర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ



బాల్కొండ ఎంపీడీవోగా విజయ భాస్కర్ రెడ్డి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన సంతోష్ కుమార్ కామారెడ్డి జిల్లా సదాశివ్ నగర్ మండలానికి బదిలీపై వెళ్లారు.

ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్‌గా రాజా

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ కమిషనర్‌గా రాజా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేసిన ప్రసాద్ చౌహాన్ స్థానంలో రాజా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తానని తెలిపారు.

క్రీడా మైదానం కోసం ప్రత్యేక చొరవ చూపండి

నవతెలంగాణ నిజామాబాద్‌సిటీ



ఎంపికి వినతిపత్రం అందజేస్తున్న బొబ్బిలి నర్సయ్య

క్రీడా మైదానం కోసం ప్రత్యేక చొరవ చూపాలని ఎంపీ అరవింద్‌కు వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్ నగరం లోని పాత కలెక్టర్ వద్ద గల క్రీడా మైదానాన్ని అలాగే ఉంచుతూ అదనంగా కూల్చిన పాత కలెక్టర్ భవన స్థలాన్ని జోడిస్తూ నాలుగు లైన్ల వకర్ ట్రాక్‌తో పాటు సింథటిక్ గ్రౌండ్ ఏర్పాటు చెయ్యాలని ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, ఎంపీ అరవింద్‌ను కోరారు. కళాభారతి పేరుతో భవనాన్ని కూల్చి వేశారని అన్నారు. ప్రస్తుతం ఉన్న క్రీడా మైదానంను సైతం ఏదో చేయాలని ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై స్పందించి క్రీడాకారులకు అండగా నిలవాలని విన్నవించారు.

పాఠశాలల్లో అక్షరాభ్యాసం

● ఘనంగా వసంత పంచమి వేడుకలు ● సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు



ధర్పల్లి మండలంలో..



ముప్కాల్ : సరస్వతి వేషాధారణలో చిన్నారి



బాల్కొండ: శాంబవి స్కూల్లో..

నవతెలంగాణ-విలేకరులు

ధర్పల్లి :వసంత పంచమి పురస్కరించుకొని పాఠశాలల్లో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో హంసవాహిని పాఠశాలలో యాజమాన్యం ప్రత్యేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఉచిత అడ్మిషన్ ఇవ్వడంతో పాటు పిల్లలకు పండితులతో అక్షరాభ్యాసం చేయించారు. మండలంలోని శ్రీ విద్య పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థులకు ఉచితంగా పలకలను పంపిణి చేశారు. కార్యక్రమంలో హంసవాహిని ఉపాధ్యాయ బృందం మాన్సింగ్, చక్రవర్తి, రామకృష్ణ, శ్రీకాంత్, నవీన్, శ్రీవిద్య కరస్పాండెంట్ సాయి కృష్ణ, చైర్మెన్ గోజూరి నడిపి గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

భీంగల్:పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో బుధవారం వసంత పంచమిని పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ బసంత్ రెడ్డి చిన్నపిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. డాక్టర్ బసంత్ రెడ్డి చిన్ననాటి స్నేహితుడు రాజేశ్వర్ సతీమణి హైదరాబాద్‌కు చెందిన అనురాధ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాఠ శాల అధ్యక్షులు డాక్టర్ జి. బసంత్ రెడ్డి, ఆయన సతీమణి కౌశల్య దేవి, పాఠశాల కమిటీ సభ్యులు గంగా రాం, నరసయ్య, అరవింద్ కుమార్, యెన్ను శ్రీధర్, మంచి గణేష్ , ప్రధానాచార్యులు రవికుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.నర్సారెడ్డి, పి. హరికృష్ణ, ఆర్. రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముప్కాల్:మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాలలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చిన్న పిల్లలకు అక్షర అభ్యసం వారి వారి తల్లిదండ్రుల సమక్షంలో చేయించారు. మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యాలయంలో 'అక్షర స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి వేషాధారణలో విద్యార్థినిలు అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాల్కొండ:మండల కేంద్రంలోని శాంభవి హైస్కూల్‌లో వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాజమాన్యం నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. పాఠశాల ఫౌండర్ బొట్ల విజయలక్ష్మి, చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు, కరస్పాండెంట్ బొట్ల రవీన్ ప్రసాద్, ప్రిన్సిపాల్ బొట్ల ఇంద్రాణి, వైస్ ప్రిన్సిపాల్ బొట్ల మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిరికొండ :మండలంలోని కిడ్స్ పార్క్ స్కూల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి మాతకు పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. స్కూల్ కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ పిల్లలకు పెన్నులు, పలకలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. పిల్లలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:మండల కేంద్రంలోని శ్రీ విద్యా సాయి ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు వసంత పంచమి ప్రత్యేకతను వివరించారు. పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

16న ఎమ్మెల్సీ, ప్రభుత్వ సలహాదారుకు స్వాగతర్యాలీ

సన్మాన సభ
నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎమ్మెల్సీగా మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులుగా మహమ్మద్ అలీ షబ్బీర్ నియమితులైన తర్వాత మొదటిసారి నిజామాబాద్ కు వస్తున్న సందర్భంగా ఈనెల 16న స్వాగత ర్యాలీ, అభినందన సభ ఉంటుందని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశ వేణు తెలిపారు. బుధవారం పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందన్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిసిసి ఉపాధ్యక్షులు తాహిర్బిన్ హమ్దాన్ మాట్లాడుతూ.. మహేష్ కుమార్ గౌడ్, మహమ్మద్ అలీ షబ్బీర్‌కు పార్టీ అధిష్టానం పదవులు ఇవ్వడం సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్య అతిథులుగా బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ చేసిన పాపాలను అప్పులను రేవంత్ రెడ్డి బయటపెడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గారంటీలను అమలు చేసే దిశగా పనిచేస్తుందని తెలిపారు. అనంతరం కేశ వేణు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకులైన మహేష్ కుమార్ గౌడ్, మొహమ్మద్ అలీ షబ్బీర్‌కు కీలకమైన పదవులు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కి, అగ్ర నాయకురాలు సోనియా గాంధీ కి ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. బోర్గమ్ బ్రిడ్జి నుండి వారికి ఘన స్వాగతా ర్యాలీ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ర్యాలీ అనంతరం ప్రగతి నగర్‌లోని మున్నూరు కాపు సంఘంలో అభినందన సభ నిర్వహించి వారి ఇద్దరికి సన్మానం ఉంటుందని తెలిపారు. సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ సభ్యులు జావిద్ అక్రమ్, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దయాకర్ గౌడ్, రాంభూపాల్, అంతిరెడ్డి విజయపాల్ రెడ్డి, సిరికొండ గంగారెడ్డి ,మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తాహెర్‌బిన్ హందాన్

ధర్పల్లి మాజీ సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్ గుండెపోటుతో మృతి

నవతెలంగాణ-ధర్పల్లి



ధర్పల్లి మాజీ సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్ బుధవారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఇంట్లోనే ఉన్నట్లుండి గుండె నొప్పి రావడంతో కుటుంబీకులు వెంటనే స్థానిక ఓ ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు తెలిసింది. గ్రామస్థులందరి నోట్లో నాలుకల మెదిలారు. గతంలో మండల కేంద్రంలోని ప్రవేటు పాఠశాల ఉపాధ్యాయులుగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించు కున్నారు. 2006లో సర్పంచుగా పోటీ చేసి ఘనవిజయం సాధించి 2011 వరకు కొనసాగారు. ఆయన, పత్యేక తెలంగాణ ఉద్యమంలో అనేక కార్యక్రమాలు చేశారు. 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మళ్లి పోటీచేసి గెలుపొంది 2024 జనవరి 31వరకు కొనసాగారు. ఆయన అకాల మరణం గ్రామస్తులను కలిచివేసింది. గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలి వచ్చి కంట తడి పెట్టారు. ఎప్పుడు తమతో బాపు, కాకా, తమ్ముడు, బావ అనే వరసలతో ఆప్యాయంగా మాట్లాడే వ్యక్తి అంటూ కన్నిరు పెట్టుకున్నారు. ఆయనవద్ద చదివిన విద్యార్థులు తరలి వచ్చారు. మృతునికి కూతురుకి వివాహం కాగా, కుమారుడు అమెరికాలో విద్యభ్యాసిస్తున్నాడు. గురువారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ముగిసిన కబడ్డీ శిక్షణ శిబిరం

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో చైతన్య నెహ్రూ యువజన సంఘం క్రీడా మైదానంలో నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-16 విభాగంలో బాల, బాలికలకు కబడ్డీ శిక్షణ పోటీలను నిర్వహించారు. 16 మంది చొప్పున (బాల,బాలికలు) క్రీడాకారులను ఎంపిక చేశామని, శిక్షణ శిబిరం ముగిసిందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులను సూర్యాపేటలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పంపనున్నట్లు వెల్లడించారు. క్రీడాకారుల భోజన సౌకర్యార్థం ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్కు ముత్తెన్న తనవంతుగా రూ.20 వేల రూపాయలను క్రీడా నిర్వహణ భాద్యులకు అందజేశారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.గంగాధర్, పీడీ రాజ్ కుమార్, రిటైర్డ్ టీచర్ అంజయ్య, కబడ్డీ సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు..

ఆర్మూర్ ఏసిపిగా బస్వారెడ్డి
జగదీష్ చందర్ బదిలీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జగదీష్ చందర్ బదిలీ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రెవెన్యూ, ఎక్సైజ్ ,పోలీస్ డిపార్ట్‌మెంట్‌లలో పలువురు అధికారులకు స్థాన చలనం కలిగించారు. వీరి స్థానంలో ఖమ్మం రూరల్‌లో పనిచేస్తున్న బస్వారెడ్డి ఇక్కడకు రానున్నట్లు సమాచారం. వీరితో పాటు బోధన్ ఎసిపి కిరణ్ కుమార్ బదిలీ కాగా వీరి స్థానంలో శ్రీనివాస్ రానున్నారు. కాగా వీరిద్దరూ జిల్లాలో గతంలో సిఐలుగా పని చేసిన వారు కావడం విశేషం. గత సంవత్సరం జులై 25న బాధ్యతలు స్వీకరించిన జగదీష్ చందర్ రాచకొండ సిసిఆర్బిలో ఏసీపిగా విధులు నిర్వహించి ఆర్మూర్ ఎసిపి గా ఆరున్నర నెలలపాటు ఇక్కడ విధులు నిర్వహించారు.

కార్మికులకు పండ్ల రసాల పంపిణీ

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ముప్కాల్ గ్రామ పారిశుద్ధ కార్మికులకు పండ్ల రసాల పానీయాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్, లయన్స్ క్లబ్ సభ్యులు సిద్ధ రమేష్, శంకర్ పటేల్, టి.సాయన్న పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన డిసిఐసి చైర్మన్

నవతెలంగాణ-కంఠేశ్వర్



అడిషనల్ కలెక్టర్‌కు బొకేను అందజేస్తున్న రాజేశ్వర్

నిజామాబాద్ జిల్లా నూతన అడిషనల్ కలెక్టర్‌గా ఎస్.కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నిజామాబాద్ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ మాయ వార్ రాజేశ్వర్ బుధవారం అభినందనలు తెలియజేశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-ముప్కాల్



బండారి శ్రీను మృతదేహం

మండలంలోని వేంపల్లి బైపాస్ రోడ్డు జాతీయ రహదారి 44పై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై భాస్కరా చారి వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లాకు చెందిన బండారి శ్రీను (52) తన కుటుంబ సభ్యులతో కలిసి జక్రాన్ పల్లి మండలం తొర్లికొండ గ్రామంలో గత కొంతకాలంగా నివసిస్తున్నారు. మృతి చెందిన బండారి శ్రీను తన కూతురును చూడడానికి నిర్మల్ పట్టణంకు తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. వేంపల్లి బైపాస్ రోడ్డు వద్ద భీమ్ క్రాస్ బేరియల్‌ను ఢీ కొట్టడంతో తలకు బలమైన దెబ్బ తగలడంతో శ్రీను అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. మృతిని పెద్ద కుమారుడు బండారి రామాంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పాఠశాలలో గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్



గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పట్టణ కేంద్రంలో గల జాంబీ హనుమాన్ వద్ద గల బాలికల ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన వేదిక, భోజనశాల గది, ఇతర గదులను బుధవారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి ఈ పాఠశాలను తెలంగాణలో మోడల్‌గా చేయాలి అని అనుకున్నాని తెలిపారు. బాలికలు చదివే దగ్గర కనీసం బాత్రూమ్ లేకపోవడం సిగ్గుచేటని, ఇక నుండి ఈ ఇబ్బంది ఉండకూడదు అని యుద్ధప్రాతిపదికన బాత్రూమ్, ఇతర నిర్మాణాలు చేపట్టినట్టు చెప్పారు. పాఠశాల చుట్టూ ఇతర వ్యక్తులు రాకుండా చూసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బీజేవైఎం నాయకులు మందుల బాలు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



పూజల్లో పాల్గొన్న సునీల్‌కుమార్

మండలంలోని బషీరాబాద్ బుధవారం నిర్వహించిన శ్రీ జగదాంబదేవి జాతర రథోత్సవంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన సతీమణి, కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో జగదంబాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవంలో పాల్గొన్న ఆయన భక్తులతో కలిసి రథాన్ని లాగారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | ఫిబ్రవరి 15, 2024 | www.navatelangana.com

సీఐ, ఎస్సైలకు సన్మానం



నవతెలంగాణ-రామారెడ్డి

నూతనంగా బాధ్యతలు స్వీకరించి, మొట్టమొదటిసారి రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సిఐ రామన్‌ను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై విజయ్ కొండను రామారెడ్డి గ్రామ బిజెపి అధ్యక్షులు అంబాయి దేవదాసు, గొల్లపల్లి బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. సన్మానించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు రెడ్డి మల్లేష్, నరేష్, సత్యం, రాజేశ్వర్, నిఖిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు కార్డులెస్ స్పీకర్ అందజేత



నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాల పూర్వ విద్యార్థి కుమ్మరి జితేందర్ హితైసులు రూ.20వేల విలువగల హహుజ కంపెనీ కార్డు లెస్ స్పీకర్‌ను వసంత పంచమిని పురస్కరించుకొని బుధవారం పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ప్రార్థన, ఇతరాత్రా సమయాలలో ఉపయోగపడుతుందనే భావనతో విరాళంగా అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. కాగా దాతకు పాఠశాల కమిటీ, ఆచార్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆచార్యులు బద్రి, కమిటీ సభ్యులు ఉడుగుల రాము, హనుమ శ్రీనివాస్, పిట్ల అశోక్ పోషకులు తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు చర్యలు

- రైతులను అప్రమత్తం చేయాలి
- జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి


పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

నవతెలంగాణ-లింగంపేట్

వరిపంటకు తెగుళ్ల నివారణకు సత్వరమే చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని లింగంపేట్, మెంగారం గ్రామాల్లో వరి పంటలను ఆమె సందర్శించారు. ఈ సందర్శనలో ప్రస్తుతం వరిలో సోకుతున్న తెగుళ్ల గురించి రైతులకు వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరిలో మొగిపురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నందున రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. దీని నివారణ కోసం క్లోరోపైరీఫాస్ అనే మందును ఎకరాకు 500 మిల్లీలీటర్లు లేదా కార్టప్ హైడ్రాక్లోరైడ్ 4జీ గులికలు ఎకరాకు 8 కిలోలు లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా బ్యాక్టీరియా ఆకు ఎండుతెగులు లక్షణాలు కనిపించాయని, దీని నివారణ కోసం ప్లాంటమైసిన్ 50 గ్రాములు ఎకరాకు పిచికారీ చేయాలని తెలిపారు. అదేవిధంగా మెంగారం గ్రామంలో పంటల నమోదును ఆమె పరిశీలించారు.

యాసంగిలో రైతులు పండించిన పంటల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పంటల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్, ఏఈఓ మధుసూధన్, రైతులు దాసరి పర్వయ్య, తంత్రి హన్మంత్, కుంట రాజు తదితరులున్నారు.

హెల్మెట్ లేకుండా ప్రయాణించొద్దు


డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహిస్తున్న ఏఎస్ఐ

నవతెలంగాణ-పిట్లం

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేనిదే ప్రయాణించరాదని ఏఎస్ఐ లింబాద్రి అన్నారు. బుధవారము మండలంలోని సిద్ధాపూర్ గేటు వద్ద వాహనములను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు అజాగ్రత్తగా మితిమీరిన వేగంతో తమ వాహనాలను నడపవద్దని సూచించారు. ప్రయాణ సమయంలో డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను తమ వెంట పెట్టుకోవాలని సూచించారు. అనంతరం వాహనదారులు ఎట్టి పరిస్థితులల్లోనూ త్రిబుల్ రైడింగ్ చేయవద్దని విశ్లేషిస్తూ త్రిబుల్ రైడింగ్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేందర్, హెూంగార్డ్స్ సాయగౌడ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వసంత పంచమి సందర్భంగా సన్మానం


బిచ్కుంద : సన్మానం పొందిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-బిచ్కుంద/రెంజల్

బిచ్కుంద మండల కేంద్రంలో గల ఎస్సీవాడలోని ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి పర్వదినం పురస్కరించుకొని సరస్వతి మాతకు పంచామతాభిషేకం, అభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతి మాత అనుగ్రహంతో అందరికీ మంచి విద్యాబుద్ధులు కలగాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. బిచ్కుంద బాలుర ప్రధానోపాధ్యాయులు కిషోర్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, పుల్కల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌కుమార్, హస్గుల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాశరథి, హస్గుల్ ఉన్నత పాఠశాల రమేష్, వాజిద్‌నగర్ ఉన్నత పాఠశాల సునీత, పత్లాపూర్ ఉన్నత పాఠశాల మల్లికార్జున్‌ను తపస్ సంఘం తరఫున సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రచ్చశివకాంత్, మండల బాధ్యులు మర్కెట్టి సంజయ్, ముత్యాల సందీప్, కిష్టయ్య, కాలనీవాసులు, విద్యార్థులు, ఉన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి..

రెంజల్ : వసంత పంచమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు చెన్నప్ప పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

అతివేగంతోనే రోడ్డు ప్రమాదాలు

- ఇన్సిడెంట్ మేనేజర్ సౌరబ్ ప్రతాప్
- జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రయాణికులకు కంటి పరీక్షలు



టోల్‌ప్లాజా సిబ్బంది కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

అతివేగంతోనే రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఇన్సిడెంట్ మేనేజర్ సౌరబ్ ప్రతాప్ తెలిపారు. బుధవారం మండలంలోని ధర్మారం టోల్‌ప్లాజాలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత టోల్‌గేట్ విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రయాణికులకు టోల్ ప్లాజా వద్ద నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్సిడెంట్ మేనేజర్ సౌరబ్ ప్రతాప్ మాట్లాడుతూ.. రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. దేశంలో ప్రతి నిమిషానికి ఓ రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువశాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతీ వ్యక్తి నియమ నిబంధనలను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు.

ఆలయ ఆవరణలో గది నిర్మాణానికి భూమిపూజ


గది నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామంలోని బాలలలిత త్రిపుర దేవి (అమ్మవారి గుడి) ఆలయ ఆవరణలో బుధవారం వసంత పంచమి శుభ సందర్భంగా గ్రామపెద్దలు గది నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. బాలలలిత త్రిపుర సుందరి దేవి ఆలయంలో దీప దూప అర్చకులుగా పనిచేస్తున్న సదానంద్ అనే అర్చకులు (పంతులు) నివాసం ఉండేందుకు గానూ గది నిర్మాణానికి భూమిపూజ చేసినట్టు వివరించారు. కార్యక్రమంలో గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షులు మద్ద పురుషోత్తం, తాజా మాజీ, సర్పంచ్ బట్టు హనుమాన్లు, ఉపసర్పంచ్ కుంట శ్రీనివాస్, వీడిసి ఉపాధ్యక్షులు చేపూర్ శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి వడ్ల గంగరాజు, దేగాం అబ్బయ్య, ఐల గౌడ్, బండ లింగారెడ్డి, పోతుగంటి గంగాధర్, బండ లింగారెడ్డి, వడ్ల ఒడ్డన్న, మాణిక్యాల సురేష్‌గౌడ్, రాజు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సాలూర తహసీల్దార్‌గా ఆర్.రమేష్

నవతెలంగాణ-బోధన్

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం అధికారుల బదిలీలను చేపట్టింది. అందులో భాగంగా సాలూర మండల తహసీల్దార్‌గా పనిచేసిన మల్లయ్య పోతంగల్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆర్.రమేష్ బదిలీపై వచ్చారు. అలాగే బోధన్ మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న ఖమర్ అహ్మద్ ఆదిలాబాద్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో మంచిర్యాల జిల్లా నుంచి వెంకటనారాయణ బోధన్ మున్సిపల్ కమిషనర్‌గా నియమితులయ్యారు. అలాగే బోధన్ మండల ఎంపీడీవోగా పనిచేస్తున్న పర్చన్న కామరెడ్డి జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో వెంకటేష్ జాదవ్ బోధన్ ఎంపీడీవోగా నియమితులయ్యారు. అలాగే డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేసిన చంద్రశేఖర్ బదిలీకాగా ఆయన స్థానంలో విష్ణువర్ధన్ బోధన్‌కు బదిలీపై వస్తున్నారు.

ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తానని మోసం

- వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-కామారెడ్డి

తప్పుడు చిరునామా చెప్పి దళిత బంధు, డబుల్ బెడ్‌రూమ్, బీసీ బంధు తదితర వాటిని ఇప్పిస్తానని చెప్పి రాములును మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కామారెడ్డి పట్టణ ఎస్‌హెచ్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని పెద్ద బజార్‌కు చెందిన మంగలి రాములు అనే వ్యక్తిని పెద్దోళ్ల విజయ్‌కుమార్ అలియాస్ జై కుమార్ అనే వ్యక్తి భిక్కనూర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా పరిచయం చేసుకున్నాడు. కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ సెక్షన్‌లో పనిచేస్తున్నానని, చాలామందికి దళితబంధు, డబల్ బెడ్ రూములు, బీసీబంధు ఇప్పించినట్లుగా మంగలి రాములతో పరిచయం పెంచుకున్నాడు. డబుల్ బెడ్ రూమ్‌తో పాటు బీసీ బంధు ఇప్పిస్తానని నమ్మబలికి గత ఆరు నెలల నుంచి అప్పుడప్పుడు మొత్తం రూ.39వేలు మంగళి రాములు వద్ద తీసుకున్నాడు. దీంతో ఈ విషయమై రాములు విజయ్‌కుమార్‌ను ఎన్ని సార్లు అడిగినా సరైన సమాధానం చెప్పకుండా 'ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో' అని బెదిరించడంతో బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు విచారణ ప్రారంభించగా గుర్రపు పెద్దోళ్ల విజయ్ కుమార్ అలియాస్ జై కుమార్ అనే వ్యక్తిని అతని ఫోన్ నెంబర్ ఆధారంగా పట్టుకొని విచారించగా, అతడు కలెక్టర్ ఆఫీసులో ఎక్కడ కూడా పనిచేయడం లేదని, కేవలం డబ్బుల గురించి అమాయకుడిని మోసం చేసినట్టుగా ఒప్పుకున్నాడు. అంతేగాక కలెక్టర్ సీసీ తెలుసు, ఎస్సీ కార్పొరేషన్‌లో అందరు తెలుసని మోసానికి పాల్పడినట్లుగా చెప్పాడు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రయాణం ఇక సులభం..

- కొనసాగుతున్న దోస్పల్లి రెండు వరుసల రోడ్డు విస్తరణ పనులు


కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని గుండూర్ రోడ్డు నుంచి దోస్పల్లి మీదుగా సోపూర్ రెండువరుసల విస్తరణ రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే దోస్పల్లితో పాటు నరేంద్ర మహరాజ్ ఉప పీఠం మీదుగా సోపూర్ పెద్దరోడ్డుకు అటాచ్‌మెంట్ పెరుగుతుంది. బంగారుపల్లి, డోన్గాం, శక్తినగర్, సోపూర్, మథురాతాండా, మహరాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లేందుకు సమయం వృథా కాకుండా ప్రయాణ దూరం తగ్గుతుంది. దీంతో ప్రయాణికులకు ప్రయాణ భారం సైతం తగ్గుతుంది.

మూలమలుపుల్లో ప్రమాదాల నివారణకు చర్యలు

- ప్రధాన రహదారిని పరిశీలించిన ఎల్లారెడ్డి సిఐ


మూలమలుపులను పరిశీలిస్తున్న సీఐ

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని రహదారి ప్రధాన మూలమలుపులను ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ బుధవారం పరిశీలించారు. ప్రధాన రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరగడంతో అందుకు గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రమాదాల నివారణకు చర్యలను వివరించారు. ప్రధాన మలుపులు ఉండడం వల్ల వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మలుపుల వద్ద ఆర్అండ్‌బీ అధికారులు సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. అతివేగం వలన విలువైన నిండు ప్రాణాలు కోల్పోతున్నారని జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ప్రధాన రహదారి ఎల్లారెడ్డి, కామారెడ్డి రహదారి పొడవునా ప్రధాన మలుపులను ఆయన గుర్తించారు. సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి సూచికలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఆయన వెంట లింగంపేట్ ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గ్రామస్తులు తదితరులున్నారు.

గ్రామాలలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి


కొనసాగుతున్న పారిశుధ్య పనులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని ఎడపల్లి, వడ్డేపల్లి గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంపీఓ రెండు గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతతో పాటు మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నారు. వీధులలో ప్రధాన రహదారులపై చెత్తచెదారాం కనిపించకుండా చర్యలు తీసుకుంటున్నారు. జనవరి 31తో సర్పంచుల పదవీకాలం పూర్తికావడంతో జిల్లాస్థాయి సంబంధిత అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని గెజిటెడ్ అధికారులను గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారులుగా నియమించారు. కార్యదర్శితో పాటు ప్రత్యేక అధికారులు గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు ఉదయం విధుల్లోకి చేరుకొని పారిశుధ్య నివారణ పనులను చేపడుతున్నారు.

ఫుడ్ సెన్స్ కార్మికుల సమ్మె నోటీస్ అందజేత


వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

ఈనెల 16న కార్మిక సంఘాలు తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్ సమ్మెలో పాల్గొంటామని సీఐటీయూ ఆధ్వర్యంలో రుద్రూర్ ఫుడ్ అండ్ సైన్స్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటరెడ్డికి కార్మికులు బుధవారం సమ్మె నోటీసును అందజేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ, జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఆశా కార్యకర్తలందరూ పాల్గొంటారని నోటీసులో పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికుల పట్ల మొండిగా వ్యవహరిస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, యూనియన్ అధ్యక్షురాలు ఉమా, మహమ్మద్ రఫీ, భూమవ్వ ప్రవీణ్ తదితరులున్నారు.

జేఈఈ మెయిన్‌లో నారాయణ విజయభేరి

- ఇది జిల్లాకే గర్వకారణం : డీఐఈవో రఘురాజ్


విద్యార్థులను అభినందిస్తున్న డీఐఈవో రఘురాజ్, కళాశాల సిబ్బంది

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జేఈఈ మెయిన్-2024లో నారాయణ కళాశాల విజయభేరి మోగించిందని, ఇది జిల్లాకే గర్వకారణమని డీఐఈవో రఘురాజ్ తెలిపారు. జేఈఈ మెయిన్-2014 ఫలితాలలో నిజామాబాద్ నారాయణ కళాశాల విద్యార్థి మర్రి హర్ష 99.62 శాతంతో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచాడు. అలాగే మాలే లిఖిత్ 94.23శాతం, శివరాశి కీర్తన 91.63శాతం, ఎంకె.సుశ్రీజ 90.78 శాతం సాధించడంతో ఆ విద్యార్థులను నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ కుంట లక్ష్మారెడ్డి, కోర్ డీన్ యువి ప్రసాద్, జీఎం కాట్రగడ్డ శ్రీనివాసరావుతో కలిసి డీఐఈవో రఘురాజ్ బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా డీఐఈవో మాట్లాడుతూ.. నారాయణ జూనియర్ కళాశాల నిజామాబాద్ బ్రాంచ్ జిల్లాకే గర్వకారణమని తెలిపారు. పోటీ పరీక్షల్లో జిల్లా వాసులు జిల్లాలోనే మొదటి స్థానంలో నిలవడం శుభపరిణామమని వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ కుంట లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్‌లో జేఈఈ మెయిన్, ఐఐటీ కోచింగ్ లతో నిష్ణాతులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్యనందించడంలో నారాయణ కళాశాల ముందుంటుందని తెలిపారు. జిల్లాలో కొత్త విద్య శఖానికి నాంది పలికినట్టయిందని వివరించారు. భవిష్యత్తులో ఐఐటీ, నీట్ వంటి జాతీయ ప్రవేశ పరీక్షల్లో, ఎంసెట్ వంటి రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల్లో కూడా నుంచి ర్యాంకులు సాధిస్తామని తెలిపారు.


అంతర్జాతీయ యోగ పోటీల్లో ఏఎస్ఐకి చోటు


ఏఎస్ఐని అభినందిస్తున్న పలువురు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఉమేష్ అంతర్జాతీయ స్థాయిలో చోటు తగ్గించుకున్నారు. గోవాలో నిర్వహించిన యోగా గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో పాల్గొన్నారు. గోవాలో ఫిబ్రవరి 8 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన ఈ స్పోర్ట్స్‌లో కామరెడ్డి జిల్లాకు చెందిన ఉమేష్‌కు మూడోస్థానం బ్రొనాజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. కామారెడ్డి జిల్లా తరఫున పాల్గొని సాధించినందుకు ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు, సిఐ రవీందర్ నాయక్, ఎస్ఐ రాజు ఏఎస్ఐ ఉమేష్‌ను అభినందించారు.

అనుమానస్పదస్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి


మృతుడి (ఫైల్)

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని వర్ష చికెన్ సెంటర్ వద్ద ఓ వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన బుధవారం వెలుగుజూసింది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (35-45) బుధవారం ఉదయం చికెన్ సెంటర్ వద్ద అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. విషయం తెలుసుకుని పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు కడపకు చెందిన వ్యక్తిగా.. కాస్మోటిక్స్ అమ్ముకోవడానికి వచ్చినట్టు పోలీసులు భావిస్తున్నారు. మృతిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.